# బర్నబా – ఒక దాతృత్వముగల దాత

## మనం దాతృత్వంతో ఇవ్వాలని మనం ప్రేమించే యేసు ఆజ్ఞాపించాడు

పిల్లలకు బోధించేవారు G1b ని చదవాలి.

**ప్రార్థన :** "పరలోకపు తండ్రీ, నీవు మాకు నీ ప్రియ కుమారున్ని మరియు నిత్యజీవాన్ని ఇచ్చావు. మేము అనుభవించడానికి అనేక మంచి విషయాలనిచ్చావు. నీవు మాకిచ్చిన మంచి యివులను శ్రేష్ఠమైన బహుమానాలను అవసరతలో ఉన్న వారితో పంచుకోవడానికి మాకు సహాయం చేయి"

**1. దాతృత్వంతో ఇవ్వడానికి మీ హృదయాన్ని సిద్ధపర్చుకొండి మరియు మీ సంఘానికి బోధించండి.**

బర్నబా మరియు ఆది క్రైస్తవులు ఔదార్యముతో ఇచ్చారు.

- అందరి అవసరతలను తీర్చడానికి మొదటి క్రైస్తవులు ఎలా ఇచ్చారో **అ.కా. 2:44–45లో చూడండి.**

  ఎ) ఏ విశ్వాసులు ఇచ్చారు?

  బి) వారు ఎవరికి ఇచ్చారు?

  *(జవాబు : ఎ) తమ వద్ద ఇవ్వగలిగింది ఏదైనా ఉన్న ప్రతివారు ఇచ్చారు. బి) అవసరతలో ఉన్న వారందరికి ఇచ్చారు.)*

- అవసరతలో ఉన్న విశ్వాసులకు సహాయపడడానికి బర్నబా ఏ విధంగా ఇచ్చాడో **అ.కా. 4:32–37లో చూడండి.**

  ఎ) అమ్మడానికి అతని వద్ద ఏమి ఉండింది?

  బి) అతడు ఎవరికి ఇచ్చాడు?

  *(జవాబు : ఎ) స్థలము బి) అవసరతలో ఉన్నవారికి పంచడానికి అపొస్తలుల కిచ్చాడు.)*

- అవసరతలో ఉన్న వారికి సంఘము ఏ విధంగా సహాయపడిందో **అ.కా. 11:28–30లో చూడండి.**

  ఎ) విశ్వాసులు ఎంత ఇచ్చారు?

  బి) వారు ఎవరికిచ్చారు?

  *(జవాబు : ఎ) వారు ఇవ్వగలిగినంత ఇచ్చారు. అంటే ఇవ్వడానికి తమకెంత సామర్థ్యముందో అంతా ఇచ్చారు. బి) యెరూషలేములోని విశ్వాసులలో ఎరికి అవసరమో వారికిచ్చారు.)*

- **సామెతలు 19:17లో క్రింది ప్రశ్నలకు జవాబులు వెదకండి.**

  ఎ) మనమెవరికివ్వాలి?

  బి) దేవుడేమి వాగ్దానం చేశాడు?

  *(జవాబు : ఎ) పేదవారికి బి) మనమిచ్చిన దానిని దేవుడు మనకు తిరిగి ఇస్తానని వాగ్దానం చేశాడు.)*

- **లూకా 6:30–38లో క్రింది ప్రశ్నలకు జవాబులు చూడండి.**

  ఎ) మనమెవరికివ్వాలి?

  బి) దేవుని వాగ్దానమేమిటి?

  *(జవాబు : ఎ) మనలనడిగిన వారందరికి బి) మనమేకొలతతో ఇచ్చామో అదే కొలతతో మనకివ్వబడుతుంది.)*

- **2 కొరింథీ 9:1–11లో క్రింది విషయాలు తెలుసుకోండి.**

  ఎ) మనమెవరి కివ్వాలి?

  బి) మనమెంత ఇవ్వాలి?

  సి) దేవుని వాగ్దాన మేమిటి?

  డి) ఇచ్చే విషయంలో మనమెటువంటి దృక్పథం కలిగి ఉండాలి?

*(జవాబు : ఎ) అవసరతలో ఉన్న క్రైస్తవులకు బి) మన హృదయంలో నిశ్చయించుకొన్నంత ఇవ్వాలి. సి) ఇవ్వడానికి సరిపడినంత మనకెప్పుడూ ఉంటుంది. డి) సంతోషంగా ఇచ్చే మనసుండాలి.)*


- **ఫిలిప్పీ 4:13-19 చూడండి.**

  ఎ) మనమెవరికివ్వాలి?

  బి) దేవుని వాగ్దానమేమిటి?

  *(జవాబు : ఎ) నూతనంగా సంఘాలను స్థాపించే అపొస్తలులకివ్వాలి బి) దేవుడు మన ప్రతి అవసరతను తీరుస్తాడు.)*

- మనం ధనసంపదలను ఎక్కడ సమకూర్చుకోవాలో **మత్తయి 6:19-21లో చూడండి.**
- మనం మొదట ఏమి వెదకాలో **మత్తయి 6:31-33లో చూడండి.**



**2. మీ జతపనివారితో కలిసి వారమంతటికి కార్యక్రమాలను రూపొందించుకొండి.**

- మీ సంఘ సభ్యుల అవసరతలను మరియు మనమెవరెవరికైతే ఇవ్వాలో వారి అవసరతలను తెలుసుకొండి.
- అవసరతలో ఉన్నవారిని దర్శించి విశ్వాసుల బహుమతులతో కానుకలతో వారిని ఆదుకొండి. మొదట మీ సంఘంలో ఉన్నవారితో ప్రారంభించి, ఆ తర్వాత సంఘస్తులు కాని వారికి కూడ మీ సేవను విస్తరించండి, గలతీ 6:10.
- మీరు విశ్వాసుల నుండి స్వీకరించిన ప్రతిపైస మరియు వస్తు రూపంలోని బహుమానాల లెక్కను ఒక పుస్తకంలో వ్రాయండి. వాటిని ఎవరెవరికి ఎప్పుడిచ్చారో కూడ వ్రాసి ఉంచండి.
- అపొ.కా.6:1-6లోవలె అక్కరలో ఉన్నవారినిగూర్చి శ్రద్ధవహించడానికి పరిచారకులను, పరిచారకురాండ్రను నియమించండి.

**3. మీ జతపనివారితో కలిసి ఆరాధనా కార్యక్రమం రూపొందించుకొండి.**

అక్కరలో ఉన్నవారికి బర్నబా ఏ విధంగా ఇచ్చాడో అపొ.కా.4:32-37లో చూడండి. దానిని నాటిక రూపంలో ప్రదర్శించండి.

క్షమించబడిన స్త్రీ యేసు పట్ల ఎలాంటి ప్రేమను చూపించిందో లూకా 7:36-50లో చదవండి.

ఆ సన్నివేశాన్ని నాటికగా ప్రదర్శించండి. విధవరాలైన పేద స్త్రీ తనవద్ద ఉన్న రెండు నాణెములను అంటే వేటితో తను బ్రతకాల్సి ఉందో, ఆ చివరి రెండు నాణెములను కూడ ఇచ్చి వేసింది. మార్కు 12:38-44. ఈ సన్నివేశాన్ని పిల్లలచే ప్రదర్శింపజేయండి. పిల్లలచే తయారు చేయబడిన ప్రశ్నలను పెద్ద వారిని అడగండి.

సామెతలు 19:17 కంఠస్థం చేయండి.

ఏదైనా అత్యవసరత ఉన్నట్లయితే కానుకలు సేకరించండి. యోహాను 3:16–17; 6:47–51; 1 యోహాను 3:16–17; రోమా 6:23లలో మన కొరకై దేవుడు ఇచ్చిన గొప్ప బహుమానములను గూర్చిన భాగాలను విశ్వాసులచే చదివించండి.

**ప్రభురాత్రి** భోజనానికై 2 దినవృ. 35:17–19 చదవండి. దేవుడు పస్కా గొర్రెపిల్లగా "యేసు"ను మనకు బహుమానంగా ఇచ్చాడు. "దేవుని గొర్రెపిల్ల" ద్వారా ఎలా పస్కా ఆచరిస్తారో విశదీకరించండి.

**ఇచ్చుట మరియు తీసుకొనుటలో పరిశుద్ధ గ్రంథం ప్రోత్సహించే వాక్యభాగాలు.**

1 దినవృ. 29:9–13

1 కొరింథి. 16:1–4

1 యోహాను 3:16–19

1 తిమోతి 5:3–5

2 కొరింథి. 9:7–8

అపో.కా. 11:28–30; 20:32–35

యకోబు 2:14–16

లూకా 7:36–50; 14:12–14

మత్తయి 6:19–21; 6:31–33; 19:28–30; 25:34–35

ఫిలిప్పీ 4:13–19

సామెతలు 11:24–28; 19:17; 21:13; 22:9; 28:27

కీర్తనలు 39:4–7

రోమా 10:13–15; 15:20–25

ద్వితీ. 8:15–19; 15:7–11

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net